**విలేకరులు కావలెను**

**మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

**Cell: 9247819181**
**8309605189**



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల గురువారం 7 నవంబర్ 2024 పేజీలు :4 వెల : 2.00


## తెలంగాణలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే షురూ




తెలంగాణ వ్యాప్తంగా సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నవంబర్ 6 న మొదలైంది.. ఇప్పటికే ఇంటింటికీ స్టిక్కర్లను అంటించిన అధికారులు..వారికి కేటాయించిన ఇండ్లకు వెళ్లి, పూర్తి వివరాలను సేకరిస్తున్నారు. ఎన్యుమరేటర్లలో ప్రైమరీ స్కూళ్ల టీచర్లు, నాన్? టీచింగ్? సిబ్బంది ఎక్కువగా ఉండడంతో ప్రతి రోజూ మధ్యాహం 2 గంటల నుంచి సర్వే చేస్తారు. సెలవు రోజుల్లో ఉదయం కూడా కుల గణన సర్వే చేయనున్నారు. వివిధ వర్గాల ప్రజల సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా జాగ్రత్తగా నమోదు చేయనున్నారు. ఏ ఇంటికి ఎప్పుడు ఎన్యుమరేటర్? వస్తారనే విషయం ముందుగానే తెలియజేస్తారు. దీంతో ఆయా కుటుంబాలకు సంబంధించిన పెద్దలు లేదా ఎవరు అందుబాటులో ఉంటే వాళ్లు ఇంటి సభ్యులకు సంబంధించిన పూర్తి సమాచారంతో సిద్ధంగా ఉండాలి.

### ముఖ్యమంత్రి సహాయనిధికి టీజీసీఏబీ భారీ విరాళం

# చెక్కు అందజేత



వరదల్లో నష్టపోయిన వారికి ఆర్థిక సహాయం చేసేందుకు తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంక్ లిమిటెడ్(టీజీకాబ్ ) సభ్యులు ముందుకు వచ్చారు. ఈ మేరకు ముఖ్యమంత్రి సహాయనిధికి భారీ విరాళాన్ని అందజేశారు. జూబ్లీహిల్స్ లోని సీఎం నివాసంలో టీజీసీఏబీ పాలకవర్గం సభ్యులు మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి రేవంత్ రెడ్డిని కలిశారు. వరదల్లో నష్టపోయిన వారికి ఆర్థిక సహాయంగా 1,51,01,116 రూపాయల చెక్ ను సీఎం రేవంత్ రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా సీఎం టీజీసీఏబీ పాలకవర్గం సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీజీసీఏబీ చైర్మన్ ఎం.రవీందర్ రావు, వైస్ చైర్మన్ కె.సత్తయ్య, డైరెక్టర్లు సహా తదితరులు హాజరయ్యారు.

## సమగ్ర కుటుంబ సర్వేతో అన్ని విధాలా లబ్ధి మంత్రి కొండా సురేఖ




రాష్ట్రంలో చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేతో ప్రజలందరికి అన్ని విధాలా లబ్ధి చేకూరుతుందని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. ఈ సర్వేతో రాష్ట్ర ప్రజల ఆర్థిక స్థితిగతుల అంచనా వేయడం జరుగుతుంది.బీసీ కుల గణనతో కులాల వారీగా రాజకీయ అవకాశాలు లభించే అవకాశం ఉందన్నారు. సమగ్ర సర్వే సేకరించిన సమాచారం గుప్తంగా ఉంచబడుతుందన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీల, మైనార్టీలకు సామాజిక, ఆర్థిక న్యాయం జరగడం కోసమే ఈ సమగ్ర సర్వే అన్నారు మంత్రి కొండా సురేఖ. 1831లో బ్రిటీష్ కాలంలో జరిగిన కుల గణన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ ఇంటింటి సమగ్ర సర్వే నిర్వహిస్తుందన్నారు. రాహుల్ గాంధీ ఛాలెంజ్ గా తీసుకుని కులగణన చేపట్టాలని సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించాలన్నారు.. రాష్ట్రంలో పథకాలు దేశానికే ఆదర్శం అన్నారు.

### దళిత బంధు రెండో విడత నిధులు ఇవ్వకపోతే రణరంగమే

# ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి



దళితబంధు రెండో విడత నిధుల విషయంలో తలతెగినా వెనకడుగు వేసేది లేదు. అండగా ఉంటా. ప్రభుత్వంతో కొట్లాడుతా.ఈ నెల 20లోగా నిధులు ఇవ్వకపోతే హుజూరాబాద్ నియోజకవర్గం రణరంగం అవుతుంది. కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులను తిరగనివ్వబోమని' హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ పట్టణంలోని తన నివాసంలో మీడియాతో మాట్లాడారు.నాడు కేసీఆర్ దళితుల అభ్యున్నతి కోసం పైలెట్ ప్రాజెక్టుగా దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టి హుజూరాబాద్‌లోని సుమారు 20వేల కుటుంబాలను ఆదుకున్నారన్నారు. రెండో విడత దళిత బంధు డబ్బులు వారి అకౌంట్లో ఉన్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఖాతాలను ఫ్రీజ్ చేసి దళితులను దగా చేస్తున్నదని మండిపడ్డారు. దళిత బంధు నిధుల విషయంలో కాంగ్రెస్ నాయకులు.. మాజీ మంత్రి గంగుల కమలాకర్‌తో పాటు తనను కావాలని బద్నాం చేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికే అసెంబ్లీ సమావేశాల్లో పలుమార్లు దళిత బంధుపై ప్రభుత్వాన్ని నిలదీశానని గుర్తు చేశారు. ఈ నెల 9న హుజూరాబాద్‌లోని తన ఇంటి వద్ద టెంట్ వేసుకొని ఉంటానని, దళిత బంధు రెండో విడత రాని వారంతా వచ్చి తమ దరఖాస్తులు నేరుగా ఇవ్వాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు పండించిన పంటను గింజ కూడా కొనడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పంటను కొనుగోలు చేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదురొంటున్నారని, ప్రభుత్వంపై నమ్మకం లేకపోవడంతో ప్రైవేట్ వ్యక్తులను ఆశ్రయించి క్వింటాల్‌కు రూ.900 నష్టపోతూ అమ్ముకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

### గల్ఫ్ ఏజెంట్ మోసం చేయడంతో

# గుండెపోటుతో వ్యక్తి మృతి



ఆర్మూర్ గల్ఫ్ ఏజెంట్ మోసం చేయడంతో ఓ వ్యక్తి గుండెపోటుతో మృతి చెందిన సంఘటన బుధవారం పట్టణంలో తీవ్ర కలవరం రేపింది. పట్టణంలో నివసించే రాజేష్ లాల్ ( 55) సంవత్సరాలు ఆయన కుమారుడు సృజన్ యూరప్ దేశానికి పంపించేందుకు పట్టణంలో ఉండే ఒక గల్ఫ్ ఏజెంట్ను ఆశ్రయించాడు.ఏజెంటు యూరప్ పంపకుండా కజకిస్తాన్ పంపడంతో అతని కుమారుడు ఇండియాకు తిరిగివచ్చాడు. దీంతో ఏజెంట్ చేసిన మోసంతో తిరిగి డబ్బులు ఇవ్వాలని బుధవారం రాజేష్ లాల్ అడుగగా స్పందించకపోవడంతో మనస్థాపానికి గురై గుండెపోటుతో ఒక ఆస్పత్రిలో మృతి చెందాడు. దీంతో మృతుని కుటుంబ సభ్యులు, సన్నిహితులు గల్ఫ్ ఏజెంట్ ఇంటి వద్ద మృతదేహంతో ఆందోళనకు దిగారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి పరిశీలించి వివరాలు సేకరించినారు. చనిపోయిన రాజేష్ లాల్ గతంలో ఓ టీవీ ఛానల్ లో రిపోర్టర్ గా పనిచేయగా, ఆయన స్వగ్రామం జక్రాన్ పల్లి మండలంలోని తోర్లికొండ యందు అంత్యక్రియలు నిర్వహించినారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## గుండ్ల చెరువులో చేప పిల్లల పంపిణీ..



**జమ్మికుంట, నవంబర్ 06( మన వార్త ప్రతినిధి)** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఆబాది జమ్మికుంట లోగల గుండ్ల చెరువులో చేప పిల్లలను హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పంపిణీ చేశారు.అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడారు.హుజురాబాద్ పరిధిలో 283 చెరువులు ఉన్నాయి,గతంలో 58 లక్షల నుండి 60 లక్షల చేప పిల్లలు పంపిణీ చేశాం.కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పుడు 26 లక్షల చేప పిల్లలు మాత్రమే వేస్తున్నారని అన్నారు.గతంలో గుండ్ల చెరువులో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు 1,09,000 వేల చేపలను వేస్తే,ఈ సంవత్సరం 54 వేల చేప పిల్లలను మాత్రమే పంపిణీ చేశారని,తెలంగాణ రాక ముందు 2013-2014 లో 3900 చెరువు మాత్రమే ఉ ండే,ప్రస్తుతం 26 వేల చెరువులు మిషన్ కాకతీయ లో పునరుద్ధరించామని చెప్పారు.85 వేల కోట్ల చేప పిల్లలు పంపిణీ చేశాం.10 కోట్ల రొయ్య పిల్లలను వేశాము. ఆనాడు 110 కోట్ల చేపలను పంపిణీ చేస్తే,తెలంగాణలో వ్యాప్తంగా 16 కోట్లు చేపలను వేస్తున్నారు.మే లో టెండర్ చేయాలి కానీ జూన్, జూలైలో చెరువులో వేస్తారు.ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నవంబర్ లో కూడా చేపపిల్లలు వేయలేదన్నారు. నిజాలు చెబుతుంటే పోలీసులను అడ్డుపెట్టుకొని మమ్మల్ని అడ్డుకోవడం దారుణం.మాపై దాడికి దిగడం తీవ్రంగా ఖండిస్తున్నారు,బెదిరిస్తే,దాడికి భయపడే సవాల్ లేదు.గతంలో 283 చెరువులో 60 లక్షల వేస్తే ఇప్పుడు 25 లక్షల చేపలు ఏందుకు వేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజేశ్వరరావు, వైస్ చైర్మన్ స్వప్నా కోటి తాసిల్దార్ రమేష్ బాబు, మత్స్యకారులు,అధికారులు నాయకులు పాల్గొన్నారు.

### తెలంగాణ జర్నలిస్ట్ మీడియా యూనియన్ సమావేశా కరపత్రాలను విడుదల చేసిన

## భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా సెక్రెటరీ ఎస్కే సాబీర్ పాషా




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 6 (మన వార్తా ప్రతినిధి)**
కమ్యూనిస్టు పార్టీ చుంచుపల్లి మండల కార్యాలయం నందు 11 నవంబర్ 2024 రోజు తెలంగాణ జర్నలిస్ట్ మీడియా యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం కరపత్రాలను భారత కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా ముఖ్యఅతిథిగా చుంచుపల్లి సిపిఐ పార్టీ కార్యదర్శి వాసిరెడ్డి మురళి సిపిఐ జిల్లా నాయకులు సలిగంటి శ్రీనివాస్ జర్నలిస్ట్ నాయకులు కొరిమెళ్ళ శంకర్ కొప్పుల రమేష్ దాసరి సాంబయ్య జక్కుల ఫాల్గుణ కత్తి బాలకృష్ణ విష్ణు కరపత్రం ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా సాబీర్ భాష మాట్లాడుతూ జర్నలిజం యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ సమాజానికి విలువైన మార్గదర్శకాన్ని అందించేటువంటి వృత్తి జర్నలిజమని ఇది సమాజానికి ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రజాపక్షంగా ప్రతిపక్షంగా కూడా బాధ్యతలు నిర్వర్తిస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు.

## హై టెన్షన్ విద్యుత్ స్తంభాల నిర్మాణం ఆపివేయాలి



**-గణేష్ వల్లి గ్రామస్థులు**
**మర్కుక్ మండల్ నవంబర్ 06(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం గణేష్ పల్లి గ్రామంలో హై టెన్షన్ విద్యుత్ స్తంభాలు నిర్మాణం చేస్తున్నారు బుదవారం గ్రామ తాజా మాజీ సర్పంచ్ మంజుల శ్రీరాములు,యువ నాయకుడు రామరాజు మాట్లాడుతూ గణేష్ పల్లి గ్రామం మధ్యలో నుండి భారీ హై టెన్షన్ విద్యుత్ స్తంభాలు నిర్మాణం చేస్తే ప్రజలకు ఇబ్బందిగా మారుతుందని ఇప్పటికే గ్రామం లో విద్యుత్ స్తంభాలతో వాహనాలకు ఇబ్బందిగా మారిందని, పాత స్తంభాలు కాకుండా మళ్ళీ కొత్తగా భారీ హై టెన్షన్ విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయడానికి గుంతలు తీస్తున్నారని దయచేసి విద్యుత్ అధికారులు గ్రామం మధ్య నుండి కాకుండా గ్రామం బయట నుండి ఈ హై టెన్షన్ విద్యుత్ టవర్ల నిర్మాణం ఏర్పాటు చేయాలని, విద్యుత్ టవర్ల నిర్మాణం వల్ల భవిష్యత్తు తరాలకు ప్రమాద భరితంగా మారుతుందని దయచేసి గ్రామం వెలుపల నుండి విద్యుత్ టవర్లను ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులకు విన్నవించారు.

## కొనుగోలు కేంద్రాల ఆకస్మికంగా తనిఖీ చేసిన స్పెషల్ ఆఫీసర్ ఆర్.వీ.కర్ణన్



**వేములవాడ, నవంబర్ 06 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
జిల్లా లోని పలు కొనుగోలు కేంద్రాలను ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్పెషల్ ఆఫీసర్, ఎన్ హెచ్ ఎం డైరెక్టర్, ఫుడ్ సేఫ్టీ కమిషనర్ ఆర్ వీ కర్ణన్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతులకు ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయన వెంట కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ఉన్నారు.

## గ్రామ అభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగా



**-కొంత మంది అవాస్త ఆరోపణలు చేస్తున్నారు...**
**-మాజీ సర్పంచ్ ముత్యాల రమణారెడ్డి...**
**సైదాపూర్,నవంబర్ 06 (మన వార్త ప్రతినిధి)**
కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలంలోని ఆకునూర్ గ్రామంలో ఉపాధి హామీ నిధులు స్వాహా చేసింది అన్న మాట అవాస్తవమని ఆకునూర్ తాజా మాజీ సర్పంచ్ ముత్యాల రమణారెడ్డి గురువారం తెలిపారు. తనను గ్రామంలో కొంతమంది వ్యక్తులు కలిసి ఉపాధి హామీ నిధులను స్వాహా చేసినట్లు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తను సర్పంచిగా ఉన్న పదవి కాలంలో గ్రామపంచాయతీ నూతన భవనాన్ని నిర్మించానని దానికి సంబంధించిన ఉపాధి హామీ నిధులు రూ. 12లక్షల 29వేల 171 ఇంకా రావాల్సి ఉందన్నారు. తనపై తప్పుడు ఆరోపణలు చేస్తే ఎవరినైనా ఉపేక్షించేది లేదన్నారు. ఇప్పటికైనా అసత్య ఆరోపణలు మానుకొని గ్రామ అభివృద్ధికి పాటు పాడాలని కోరారు. నేను అభివృద్ధి చేసే వ్యక్తిని,అవినీతి చేసే వ్యక్తిని కాదని అన్నారు.

## కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి, ఎమ్మెల్యే



**శంకరపట్నం,నవంబర్ 06 (మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర బీసీ సంక్షేమం, రవాణాశాఖామాత్యులు పొన్నం ప్రభాకర్, మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ బుధవారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు.కొనుగోళ్లు జరుపుతున్న తీరును వారు పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ,ధాన్యం కొనుగోళ్లలో మోసాలకు తావుండకూడదన్నారు. తాలు,తరుగు పేరుతో కోతలు విధించడం తగదన్నారు.కొనుగోళ్ల విషయంలో రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దన్నారు.కొనుగోళ్లను సజావుగా నిర్వహించాలన్నారు.కొనుగోళ్ల విషయంలో రైతులు సంతోషంగా ఉన్నారన్నారు. రైతులకు అసౌకర్యం కలిగించకుండా చూడాలన్నారు.గురువారం కూడా కొనుగోలు కేంద్రానికి వచ్చి పరిశీలిస్తానని ఎమ్మెల్యే చెప్పారు.

### రాజన్నను దర్శించుకున్న శ్రీ ఆది శంకర భగవత్పాద పరంపరాగత మూలామ్నాయ సర్వజ్ఞ పీఠాధీశ్వరులు



**-శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి మహా స్వామి...**
**వేములవాడ, నవంబర్ 06 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
అయోధ్య రామ మందిరంలో అతి త్వరలోనే శాశ్వత ప్రతిష్ట గావింపబడుతున్న స్వర్ణ తాపడం చేయబడిన 108 కిలోల,శ్రీరామ మహా యంత్రము,రథయాత్రగా బయలుదేరి వేములవాడ చేరుకున్న సందర్భంగా స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక దర్శనము చేసుకొన్న అనంతరం నాగిరెడ్డి మండపంలో అర్చకులు వేదోక్త ఆశీర్వదించారు ఆలయ ఏ ఈ ఓ బ్రహ్మన్న గారి.శ్రీనివాస్ లడ్డు ప్రసాదం అందజేశారు.

## గంభీరావుపేటలో వడ్ల కొలుగోలు సెంటర్ ప్రారంభం



**గంభీరావుపేట నవంబర్ 6 మన వార్త ప్రతినిధి**
ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అద్వార్యములో గంభీరావుపేట లో ,ఏఎంసీ చేర్మన్ అనుమతి తో డైరెక్టర్ కోట లింగం ఎడబోయన ప్రభాకర్ మరియు కె డి సి సి సెంటర్ ఇంచార్జ్ అక్క పెల్లి మంజుల రిబ్బన్ కట్ చేసి వడ్ల కొనుగోలు సెంటర్ ను ప్రారంభించారు,ఈ సందర్భంగా లింగం మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని దళారులకు తక్కువ ధరకు అమ్ముకొని మోసపోవద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కొనుగోలు సెంటర్లను ప్రారంభించి సరైన మద్దతు ధరను ప్రకటించింది కాబట్టి రైతులు నేరుగా వరి ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు సెంటర్లకే అమ్ముకొని మద్దతు ధరను పొందాలని రైతులకు సూచించారు, తూకం విషయంలో ఒక బస్తాకు 40 కిలోల 600 గ్రాములు కాంట వేయబడును, కొనుగోలు సెంటర్లలో అన్ని వసతులను ప్రభుత్వమే సమకూర్చడం జరిగింది,ఎవరైనా రైతులను మోసం చేసే ప్రయత్నం చేస్తే వారిపై కఠిన చర్యలు తప్పవాని ఈ సందర్భంగా ఘాటుగా విమర్శించారు, ఈ కార్యక్రమంలో వీరితోపాటు కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ (గౌరి) శంకర్, పెద్ద వేణి మల్లయ్య ఎర్ర నరసయ్య, కె పెద్ద రాంరావు, జంగం రాజులు,అక్క పెల్లి బాలయ్య యువ నాయకుడు రాజా శేఖర్, డి దేవయ్య, జి లింగం యాదవ్. డి లచ్చయ్య,కె దేవయ్య యం మహేష్,, పి వెంకటి ,జి శంకర్ ,కె ముత్యం రావు, మరియు రైతులు హమాలీలు గ్రామస్తులు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## వివిధ గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**మహమ్మదాబాద్. నవంబర్ 06. (మన వార్తా ప్రతినిధి)**
మహమ్మదాబాద్ మండల పరిధిలోని చౌదర్ పల్లి, మంగంపేట,మొకర్లాబాద్,జూలపల్లి, దేశాయి పల్లి, గ్రామాలలో బుధవారం ఐకెపి ద్వారా వరి కొనుగోలు కేంద్రాలను పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మహమ్మదాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేయం.నారాయణ,మాజీ ఎంపీపీ శాంతి రంగ్యా, ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు ముకుందం, మండల వ్యవసాయ అధికారి నరేందర్ ఏఈఓ నికిత, ఏపిఎం సునీత, సిసి ఇందిరా, స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతుల కళ్ళల్లో ఆనందం చూడటమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేయం.నారాయణ అన్నారు.రైతుల భాగస్వామ్యం, ఆశీస్సులతోనే కాంగ్రెస్ పాలన కొనసాగుతోందని చెప్పారు. ఏ గ్రేడ్ వడ్లకు రూ/- 2 320, బి గ్రేడ్ కు రూ/-2,300 అదనంగా సన్న వడ్లకు అదనంగా 500 బోనస్ ప్రభుత్వం ఇస్తుందని అన్నారు.

## 5 మోటార్ సైకిళ్లు దొంగలించిన నిందితున్ని అరెస్టు చేసిన



**-గజ్వేల్ ఇన్స్పెక్టర్లు సైదా, ముత్యం రాజులి**
**-పోలీస్ స్టేషన్ గజ్వేల్..**
**గజ్వేల్ నవంబర్ 06(మన వార్త ప్రతినిధి జి మురళి)**
కేసు వివరాలు ఇరువురు ఇన్స్పెక్టర్లు తెలియపరుస్తూ ఈరోజు తేదీ 6-11-2024 నాడు ఉదయం నమ్మదగిన సమాచారంతో గజ్వేల్ లో బైకుల ను దొంగలించిన వ్యక్తి తూప్రాన్ లో ఉన్నాడని నమ్మదగిన సమాచారంతో వెంటనే అక్కడికి వెళ్లి నిందితుడు దండు రాగూర్ తండ్రి మల్లయ్య వయసు :22 సంవత్సరాలు, నివాసం: రావెల్లి గ్రామం తూప్రాన్ మండలం మెదక్ జిల్లా అతనిని చాకచక్యంగా పట్టుకొని గజ్వేల్ పోలీస్ స్టేషన్కు తీసుకొని వచ్చి విచారించగా పై నిందితుడు దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక బైకును, గౌరారం పిఎస్ పరిధిలో ఒక బైకును, గజ్వేల్ పిఎస్ పరిధిలో మూడు బైకులను దొంగతనము చేసినాడని అంగీకరించినందున నిందితుని వద్దనుండి ఐదు మోటర్ సైకిల్ స్వాధీనం చేసుకొని అరెస్టు చేసి జ్యూడీషియల్ రిమాండ్కు పంపించిన అడిషనల్ ఇన్స్పెక్టర్ ముత్యం రాజు మోటార్ సైకిల్ దొంగను చాకచక్యంగా పట్టుకున్నందుకు ఇన్స్పెక్టర్లు సైదా, ముత్యంరాజు, ఎస్ఐ శంకర్, క్రైమ్ పార్టీ సిబ్బంది యాదగిరి ఏఎస్ఐ, కానిస్టేబుళ్లు నవీన్, రవి ,నరేందర్, వెంకటేష్ ,స్వామి లను గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి అభినందించినారు.

## నాకు న్యాయం జరిగే లోపు నా ప్రాణం పోతుందేమో నాకు న్యాయం చేయండి అంటున్న బిస్మిల్లాబి



**నవంబర్ 6 మనవార్త ప్రతినిధి**
**-వాడియాలనిరుపేదరాలుబిస్మిల్లాబి కి న్యాయం జరిగే వరకూ అండగా ఉంటా**
**-జిల్లా బిజెపి ఎస్టి మోర్చా వైస్ ప్రెసిడెంట్ నరేష్ నాయక్**
మిడ్జిల్ మండల కేంద్రంలోన వాడియాల గ్రామానికి చెందిన బిస్మిల్లా అనే వృద్ధురాలు భర్త పేరు అహ్మద్ హుస్సేన్, సంబంధించిన రెండు ఎకరాల 14 గుంటల భూమిని, మరియు ఇంటిని కొందరు అధికారుల రాజకీయ నాయకులఅండదండలతోబిస్మిల్లాబి యొక్క మరిది షర్ఫుద్దిన్ ఆక్రమించారని గతంలో పలుమార్లు మిడ్జిల్ మండల ఎమ్మార్వో కి విన్నవించుకోవడం జరిగింది, ఎమ్మార్వో స్పందించకపోవడంతో మహబూబ్నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగే ప్రజావాణికి ఆరు నెలల క్రితం ఫిర్యాదు చేయడం జరిగింది. పలు పత్రికల్లో టీవీ ఛానల్ లో కథనాలు రావడంతో ఈ న్యూస్ వైరల్ అయ్యింది. ప్రజల పక్షాన ఉంటుందని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం మరి 90 సంవత్సరాలు పైబడిన బిస్మిల్లా బి వృద్ధురాలికి న్యాయం చేయకపోవడం అనేది కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క పనితీరుకు నిదర్శనం అన్నారు. ప్రజల తరపున న్యాయం చేయడానికి, ప్రజలకి అండగా ఉంటామని మాటల వరకే పరిమితం చేస్తున్నా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం , స్థానిక ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ఏ రకంగా మేము ప్రజలకు అండగా ఉంటామనిప్రజా ప్రభుత్వమని ఎందుకు ప్రచారాలు చేసుకుంటున్నారని నరేష్ నాయక్ అన్నారు.ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి స్పందించి వాడియాల గ్రామానికి చెందిన కటిక పేద బిస్మిల్లా బి కుటుంబానికి న్యాయం చేయాలని నరేష్ నాయక్ డిమాండ్ చేశారు.అలాగే బిస్మిల్లా బి కి వాడియాల గ్రామంలో ఉన్న రెండు ఎకరాల 14 గుంటలు ఏ అధికారిఏనాయకుడుఅండదండలతో రెవిన్యూ రిజిస్టర్ లో షర్ఫుద్దీన్ పేరా ఏ విధంగా మార్చారని దీనికి సహకరించిన వారు ఎంతటి వారైనా అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈరోజు మిడ్జిల్ మండల ఎమ్మార్వో కి ఫిర్యాదు చేయడం అలాగే వాడియాల గ్రామంలో92/అ సర్వేనెంబర్ లో బిస్మిల్లా బికి సంబంధించిన రెండు ఎకరాల 14 గుంటలు. తన సొంత ఇంటి స్థలం తన పేరు మీద వచ్చే విధంగా చూడాలని ఎమ్మార్వో ని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి బూత్ అధ్యక్షులు చందు నాయక్, వంశీ. వంశి నాయక్. తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులకు కృతజ్ఞతలు



**-అభినందనలు తెలిపిన మాదిగ జే.ఏ.సి.రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోదుగు. జోగారావు**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 6 (మన వార్త ప్రతినిధి)**

ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని మేదర్ బస్తిలో మాదిగ జే.ఏ.సి. ముఖ్యనాయకుల సమావేశంలో మాదిగ జే.ఏ.సి.రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోదుగు జోగారావు మాట్లాడుతూ, దేశ సంపద,వనరులను ప్రజలందరికి అందాలని ఆకాంక్షించిన తెలంగాణ రాష్ట్ర గౌరవ ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ మల్లు.బట్టివిక్రమార్క గారికి ప్రత్యేక కృతజ్ఞతలు,అభినందనలు తెలిపినారు.వారు భవిష్యత్ లో ఎన్నో అత్యున్నత పదవులు అధిరోహించాలని దేశ సంపదను,వనరులను దేశ ప్రజలందరికి అందే విధంగా కృషి చేయాలని,దేశ రాజకీయాలలో తనదైన ముద్ర వేయాలని తెలిపినారు.అదే విధంగా యస్.సి.యస్.టీ.ల రిజర్వేషన్ల ఉప వర్గీకరణను సుప్రీంకోర్టు ఆదేశం ప్రకారం డా.బి.ఆర్.అంబేద్కర్ కలిపించిన రిజర్వేషన్ సంపద ఫలాలు యస్.సి.,యస్.టీ.,కులాలలోని ఉప కులాల వారందరికి అందే విధంగా యస్.సి.,యస్.టీ.,ల వర్గీకరణను తెలంగాణ రాష్ట్రంలో త్వరగా అమలు జరిగేటట్లు కృషి చేసి,ఉప కులాల జీవితాలలో వెలుగులు నింపి మరో అంబేద్కర్ గా చిర స్థాయిగా నిలవాలని కోరినారు.ఈ సమావేశంలో టి.ప్రవీణ్,జి.కుమార్,యన్.చంద్రశేఖర్ తదితరులు పాలుగోన్నారు.

## చలో కామారెడ్డి పోస్టర్ ఆవిష్కరణ..



**-ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు పిట్టల దేవరాజు.....**

**వేములవాడ నవంబర్ 06 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండల పరిషత్ ఉన్నత పాఠశాల గర్ల్స్ లో మండల విద్యాధికారి భూక్య బన్నాజీ చేతుల మీదుగా ఎస్సీ ఎస్టీ యుఎస్ తెలంగాణ విద్యా మహాసభల పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది డిసెంబర్ 1 మరియు రెండవ తేదీలలో కామారెడ్డి జిల్లా కేంద్రం లో జరిగే ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయుల విద్యా మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి సంఘం పిలుపు నివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు పిట్టల దేవరాజు మరియు ప్రధాన కార్యదర్శి ఎమ్మార్పీ అజయ్ కుమార్ అసోసియేట్ అధ్యక్షులు మారంపల్లి రాజయ్య కార్యదర్శి కట్కూరి ముఖేష్ వంకాయల లక్ష్మీ రాజం మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగింది.

## మృతుల కుటుంబాలకు రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ 10,000 రూపాయల ఆర్థిక సాయం



**నవంబర్ 6 మన వార్త ప్రతినిధి**

కడ్తాల్ మండల కేంద్రంలో మంగళవారం సాయంత్రం మరణించిన అశోక్, ఎక్వాయి పల్లి గ్రామపంచాయితీలో ఏదుల అలివేలు మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ మృతుల కుటుంబాలను పరామర్శించారు. అనంతరం మృతదేహాలకునివాళులర్పించారు. తదుపరి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఒక్కో కుటుంబానికి 5000 రూపాయలు చొప్పున రెండు కుటుంబాలకు పదివేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో రైతు అధ్యక్షుడు జోగు వీరయ్య, మాజీ ఎంపిటిసి లచ్చి రామ్ నాయక్ ఏఎంసి డైరెక్టర్ లాయక్ అలీ నాయకులు చందోజి బిక్షపతి వెంకటేష్, లక్ష్మణ్ సుమన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రీడల్లో రాణించాలి ఎమ్మెల్సీ యాదవరెడ్డి



**-క్రీడలు మానసిక ఉల్లాసం తో పాటు శరీర దృఢత్వం కలిగిస్తాయని మున్సిపల్ చైర్మన్ రాజమౌళి అన్నారు...**

**గజ్వేల్ నవంబర్ 06(మన ప్రతినిధి జీ మురళి)**

విద్యార్థినీ విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని ఎమ్మెల్సీ యాదవ రెడ్డి అన్నారు బుధవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో చెస్ క్రీడాకారుల సెలక్షన్స్ నిర్వహించారు ఇందులో దాదాపు 200 మంది క్రీడాకారులు వివిధ ప్రాంతాల నుండి పాల్గొనగా వారికి చెస్ పోటీలు నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన కొంతమంది విద్యార్థిని విద్యార్థులను ఎంపిక చేశారు వారిని తూముకుంటలో శుక్రవారం జరిగే రాష్ట్రస్థాయిలో చెస్ పోటీలకు ఎంపిక చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజమౌళి తో కలిసి పాల్గొన్న ఎమ్మెల్సీ యాదవ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు విద్యతోపాటు క్రీడలో రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని, చదరంగం పోటీల్లో పాల్గొని గజ్వేల్ సత్తా చాటాలని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు.అనంతరం ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ ఎలియాస్ రావు మాట్లాడుతూ, చదరంగం క్రీడ విద్యార్థిని విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని రాష్ట్రస్థాయిలో నిర్వహించే చెస్ పోటీలకు గజ్వేల్ ప్రాంతం నుండి సెలెక్ట్ అయిన విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జకియుద్దిన్, కౌన్సిలర్లు దుంబాల లక్ష్మి కిషన్ రెడ్డి, బొగ్గుల చందు, పీఈటీలు, విద్యార్థిని,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## డీసీఎంఎస్ కేంద్రాన్నిప్రారంభించిన తహసిల్దార్ రాణి..



**-డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు..**

**ఇల్లందకుంట : నవంబర్ 6 :( మన వార్త ప్రతినిధి)**

ఇల్లందకుంట డీసీఎంఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో వారి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన తాసిల్దార్ రాణి.ఈ సందర్భంగా తాసిల్దార్ రాణి మాట్లాడుతూ రైతులు వడ్లు ఆరబెట్టి తరువాత కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు పొందాలని కోరారు రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఐ నాగరాజు వరి ధాన్యం కొనుగోలుదారులు, రైతులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాజన్న సిరిసిల్లా జిల్లా కార్యదర్శి గా ఎన్నికైన సిలువేణి మల్లేశం



**రాజన్న సిరిసిల్ల నవంబర్ 06 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**

జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాజన్న సిరిసిల్ల అధ్యక్షులు మ్యాకల పర్శరాములు ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి గా అరేపెల్లి మాజీ సర్పంచ్ సిలువేని మల్లేశంని ని ఎపింక చేశారు . ఈ సందర్బంగా జిల్లా అధ్యక్షులు పర్శరాములు మాట్లాడుతూ బీసీ లకు విద్య, ఉద్యోగం, రాజకీయలలో అన్యాయం జరుగుతుంది. బీసీ ల హక్కులకోసం పోరాడాలని కోరారు.ఈ కార్యక్రమం లో జిల్లా బీసీ సంఘం ప్రధాన కార్యదర్శి బైరాగోని గోపి గౌడ్ ,కార్యదర్శి ఎడ్ల నరేందర్ నాయకులు సర్ఫొద్దీన్, దేవయ్య,యాస స్వామి పాల్గొన్నారు.

## జగద్గిరిగుట్ట డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు రుద్ర అశోక్ ను పరామర్శించిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్,నవంబర్,06,(మన వార్త), ప్రతినిధి,గట్ల బలికాంత్**

ఇటీవల అనారోగ్యంతో కాలుకు శస్త్ర చికిత్స చేయించుకున్న జగద్గిరిగుట్ట డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు రుద్రా అశోక్ ను జగద్గిరి గుట్ట దేవమ్మ బస్తిలోని ఆయన నివాసంలో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఇవల్ల పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ... నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తెలియజేస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేసే డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్ పూర్తి శక్తితో త్వరగా కోలుకోవాలన్నారు.డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్ ను పరామర్శించిన వారిలో నియోజకవర్గ నాయకులు,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయంలో సామూహిక కార్తీక దీపోత్సవం సందర్భంగా వైభవంగా,సాంస్కృతిక కార్యక్రమాలు..



**-జ్యోతిప్రజ్వలన చేసి సాంస్కృతిక కార్యక్రమాలను ప్రారంభించిన ఆలయ ఏ ఈ ఓ. జయకుమారి..**

**వేములవాడ, నవంబర్ 06 (మన వార్త ప్రతినిధి నందు రావు):**

కార్తీక మాసం సందర్భంగా దేవాదాయ శాఖ ఆదేశాల మేరకు తేది: 02-11-2024 శనివారం నుండి తేది: 01-12-2024 ఆదివారం వరకు సామూహిక కార్తీక దీపోత్సవం సందర్భంగా ఈరోజు రాజన్న ఆలయ కళావేదిక ప్రాంగణంలో ఏ ఈ ఓ జయకుమారి, జ్యోతిప్రజ్వలన చేసి సాంస్కృతిక కార్యక్రమాలను ప్రాంభించారు,ఈ నేపథ్యంలో శ్రీ వెంకటేశ్వర భజన మండలి కోరేం వారిచే భక్తి భజన గానం నిర్వహించారు.సామూహిక కార్తీక దీపోత్సవం,రాజన్న ఆలయంలోసామూహిక కార్తీక దీపోత్సవం కార్యక్రమంనుసుహాసినీలచే సా॥ 6:00 గం॥ల నుండి రాత్రి ॥ 8:00 గం॥ల వరకునిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు నమిలకొండ రాజు, భాస్కర్, తమ్మల వెంకన్న ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ అధ్యాపకుల సమస్యలు పరిష్కారానికై నిరంతరగా శ్రమిస్తున్నాం

**-పిఆర్ టియు టి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి..**

**హసన్ పర్తి నవంబర్ 6(మనవార్తప్రతినిధి కొడెపాకశ్రీకాంత్):** ఉపాధ్యాయుల అధ్యాపకుల ప్రొఫెసర్ సమస్యల పరిష్కారానికి నిరంతరంగా శ్రమిస్తున్నామని పి ఆర్ టి యు టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్ రెడ్డి అన్నారు గురువారం పిఆర్ టి యు ఆధ్వర్యంలో హసన్ పర్తి బాలుర, బాలికల ఉన్నత పాఠశాల ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఎంజెపి,డిగ్రీ కళాశాలలో ఉపాధ్యాయ శాసనమండలి ఓటరు నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా హసన్ పర్తి మండల పిఆర్టి టిఎస్ అధ్యక్షులు చాడ సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ వరంగల్, ఖమ్మం,నల్గొండ ఉపాధ్యాయ శాసనమండలి నియోజక వర్గ అధ్యాపక, ఉపాధ్యాయ సంఘాలు బలపరిచిన పి ఆర్ టి ఎస్ అధికారి అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని పేర్కొన్నారు,మార్చిలో జరిగే ఎన్నికలలో మొదటి ప్రాధాన్యత ఓటు తన వేసి తనను గెలిపించాలని కోరారు.ఆత్మగౌరవ నినాదంతో పిఆర్ టియు స్థాపించినప్పటి నుండి ఉపాధ్యాయులకు అనేక సౌకర్యాలు సాధించిపెట్టిందని పేర్కొన్నారు. దేశ చరిత్రలో ఏ నాయకుడు చేయని విధంగా తాను రాజీనామా చేస్తానని ప్రకటించడంతో, ప్రభుత్వం దిగివచ్చి 2018లో 30 శాతం ఫిట్ మెంట్ తో పిఆర్ సి ప్రకటించిందని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా 2023 జూలై నుండి మంచి ఫిట్ మెంట్ తో పి ఆర్ సి సాధించి తీరుతామని ప్రకటించారు.అపరిష్కృతంగా ఉన్న సమస్యలన్నిటిని పరిష్కారానికై తమ సంఘం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.రాబోయే శాసనమండలి ఎన్నికల్లో తనని గెలిపించినట్లైతే అందుబాటులో ఉండి సమస్యల పరిష్కరానికై కృషిచేసి అందరి మన్ననలను పొందుతానని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా పిఆర్ టియు టిఎస్ నాయకులు తిరుపతి రెడ్డి, శ్రీదర్, ప్రబాకర్ రెడ్డి, ఇ సుమాదేవి, మధుకర్ రెడ్డితదితరులు పాల్గోన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అమలు చేసిన ఆరు గ్యారంటీలు కచ్చితంగా ప్రతి ఇంటికి చేరుతాయి



**ఇల్లందకుంట : నవంబర్ 06 :( మన వార్త ప్రతినిధి)**

బుదవారం రోజున ఇల్లంతకుంట మండల కేంద్రంలో లోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గూడెం సారంగపాణి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వంగ రామకృష్ణ, మాజీ ఎంపిటిసి ఎక్కెటి సంజీవరెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్, బిజెపి నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ పథకాల అమలు తీరుకు వస్తున్న ఆదరణను జీర్ణించుకోలేక విమర్శలు చేస్తున్నారు బిఆర్ఎస్ పదేళ్లలో రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి హనాడు రైతులకు రుణమాఫీ చేయలేనివారు, ఈరోజు రైతుల గురించి ముసలి కన్నీరు కార్చడం సిగ్గుచేటు బడుగు బలగైన వర్గాలతో పాటు సబండవర్ణాలకు కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్నటువంటి ఆరు గ్యారంటీలు కచ్చితంగా ప్రతి ఇంటికి చేరుతాయి కాబట్టి బీఆర్ఎస్ పార్టీ ఉనికి లేకుండా పోతుందని భయంతో కావాలనే ప్రభుత్వం వడ్లు కొనడం లేదని రైతులను ఉసిగొల్పే ప్రయత్నం చేస్తున్నారు. పద్ధతి మార్చుకోకపోతే రానున్న రోజులలో మిమ్మల్ని రైతులు తన్ని తరిమి రోజు వస్తుంది ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అమలు చేసేపథకం సమగ్ర కులగణన తో ఆరు గ్యారంటీలు ప్రతి అర్హునికి అందించేలా మా కాంగ్రెస్ నాయకులం అందరం కంకణబద్ధులమై చేరవేసేందుకు ముందుంటామని తెలియజేస్తూ మరొకసారి మా సీఎం రేవంత్ రెడ్డి గారి పైన పొన్నం ప్రభాకర్ గారి పైన కాంగ్రెస్ నాయకుల పైన అచ్చోసిన ఆంబోతులా వ్యవహరిస్తున్న హుజురాబాద్ నియోజకవర్గం శాసనసభ్యులు వ్యవహరించే మార్చుకోకపోతే వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఈ సందర్భంగా టిఆర్ఎస్ బిజెపి నాయకులను హెచ్చరిస్తున్నాం అన్ని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కనుమల్ల రామకృష్ణ, పెద్ది కుమార్ ఉప్పులా,యిలారెడ్డి ,ఉడత రత్నాకర్ ,బొమ్మ శ్రీనివాస్ ,బండి మల్లయ్య, రాజబాబు ,లింగయ్య రమేష్, దిలీప్, తదితరులు పాల్గొన్నారు.

## ధర్మయుద్ధ మహాసభ విజయవంతం చేయాలి..



**శాయంపేట (మనవార్త నవంబర్ 06)** శాయంపేట మండల కేంద్రంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అనుబంధ సంఘాలముఖ్య కార్యకర్తల సమావేశం ముక్కెర ముఖేష్ మాదిగ అధ్యక్షతన నిర్వహించగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మంద రాజు మాదిగమహాజన సోషలిస్ట్ పార్టీ హనుమకొండ జిల్లా కోఆర్డినేటర్.మరియు జన్ను దినేష్ మాదిగ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితిహనుమకొండ జిల్లా కోఆర్డినేటర్ హాజరై మాట్లాడుతూ ఆగస్టు ఒకటో తారీఖున సుప్రీంకోర్టు తీర్పును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్వీకరిస్తూ నిండు అసెంబ్లీలోతెలంగాణ ముఖ్యమంత్రి ఇనుముల రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్ధతఏబిసిడి వర్గీకరణఅమలు చేసే బాధ్యతతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుంది ప్రత్యేకంగా ఆర్డినెస్ తీసుకొచ్చివర్గీకరణ చేస్తామనిఅసెంబ్లీలో చెప్పడం జరిగింది.ఆగస్టు సెప్టెంబర్ అక్టోబర్ నవంబరు నాలుగునెలలు గడిచినా కూడాఎస్సీ వర్గీకరణ గురించిముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడకపోవడంమాదిగ జాతిపైచిత్తశుద్ధి లేదని నిదర్శనంగా రేవంత్ రెడ్డి సర్కారుకపట ప్రేమ చూపిస్తుందని మందకృష్ణ మాదిగగ నాయకత్వంలో అతిపెద్ద పోరాటానికి శ్రీకారం చుడుదామని రేవంత్ రెడ్డి సర్కార్ పైన యుద్ధం చేస్తాం సి వర్గీకరణ సాధించేవరకురకు ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం.రానున్న రోజులలో ప్రతి గ్రామ గ్రామాన ఎమ్మార్పీఎస్ . పునర్నిర్మాణం చేసి తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ కేంద్రంగా.20 లక్షల మాదిగల ధర్మయుద్ధ మహాసభ నిర్వహిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలోమహాజన సోషలిస్ట్ పార్టీమండల కమిటీ వేయడం జరిగిందిమహాజన సోషలిస్ట్ పార్టీ శాయంపేట మండల కన్వీనర్ మామిడి భాస్కర్ మాదిగ.కో కన్వీనర్ గామంద సదానందం మాదిగను నియమించడం జరిగింది .ఈ కార్యక్రమంలో పాల్గొన్నఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్,ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు బండారిరి సురేంద్ర,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏ శంకర్,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి జిల్లెల్ల మురళి,ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు.అరికిల్ల దేవయ్య, రేణిగుంట్లనగేష్,రమేష్, కొమ్ముల శివ, టిఆర్ఎస్పి రాష్ట్ర నాయకులు మారేపల్లి సుధాకరు,కొయ్యడ సాంబయ్య,తదితర కుల పెద్దలు పాల్గొన్నారు.

## బీ ఆర్ ఎస్,కాంగ్రెస్ నాయకుల మధ్య వివాదం..



**జమ్మికుంట, నవంబర్ 06( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట గుండ్ల చెరువులో ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమంలో రసాభాస జరిగింది.ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి స్పీచ్ ను కాంగ్రెస్ శ్రేణులు అడ్డుకున్నారు. కాంగ్రెస్, బి అర్ ఎస్ కార్యకర్తల మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది.ఒకే సారి పరిస్థితి ఉద్రిక్తం గా మారడం తో పోలీసుల జోక్యం తో వివాదం సద్దుమణిగింది.జమ్మికుంట గుండ్ల చెరువులో చేప పిల్లలను వేసే కార్యక్రమాన్ని ప్రారంభించిన హుజరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి. బారస ప్రభుత్వ హయాంలో అప్పటి సీఎం కేసీఆర్ ప్రాధాన్యత ఇచ్చారని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సగానికి పైగా చేప పిల్లలను పెంచేందుకు సగానికి పైగా తగ్గించిందని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతుండగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇది పార్టీ కార్యక్రమం కాదని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, బారాస నాయకుల మధ్య వాగ్వాదం జరిగింది.జమ్మికుంట సిఐ రవి అధ్వర్యంలో సిబ్బంది కాంగ్రెస్ పార్టీ నాయకులను అడ్డుకొని అక్కడ నుంచి పంపించారు.దీంతో వివాదానికి తెర పడింది.కాంగ్రెస్ పార్టీ గుండాలు తనపై దాడి చేసేందుకు యత్నించారని ఎమ్మెల్యే ఆరోపణలు చేశారు. తాను మాట్లాడిన దాంట్లో ఏదైనా తప్పిదం ఉంటే ముక్కు నేలకు రాస్తానని ఎమ్మెల్యే సవాల్ చేశారు.

## సర్వేలో పద్మశాలి కులాన్ని స్పష్టంగా నమోదు చేయించాలి

**-మాజీ ఎంపీపీ బాసాని చంద్రప్రకాష్..**



**శాయంపేట (మన వార్త నవంబర్ 06)**కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నెల 6 నుంచి 20 వరకు చేపడుతున్న కుల గణన సర్వేలో పద్మశాలి కులస్తులు అందరూ పద్మశాలి కులాన్ని ఎన్యుమరేటర్లతో స్పష్టంగా నమోదు చేయించుకోవాలని మాజీ ఎంపీపీ బాసాని చంద్రప్రకాష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన బీసీ డిక్లరేషన్ లో భాగంగా ప్రతి కుటుంబానికి కుల గణన సర్వే చేపడుతుందని అన్నారు.పద్మశాలి కులస్తులందరూ కాలం 7లో నేతకాని చాలా అని రాయించకుండా పద్మశాలి అని నమోదు చేయించాలని సూచించారు. కులం పేరును స్పష్టంగా నమోదు చేయించాలని అన్నారు.కుల గణాలలో పద్మశాలి కులస్తుల జనాభా కూడా ప్రభుత్వానికి తెలుస్తుందన్నారు. జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు పెరిగి అవకాశం ఉంటుందని,దీంతో అర్హులందరికీ అవకాశం లభిస్తుందని మాజీ ఎంపీపీ తెలిపారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం...



**శాయంపేట (మనవార్త నవంబర్ 6)**భూపాలపల్లి మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకటరమణారెడ్డి మరియు వరంగల్ రూరల్ జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ మరియు బిఆర్ఎస్ పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గండ్ర జ్యోతి ఆదేశానుసారం.శాయంపేట మండలం మైలారం గ్రామానికి చెందిన మస్కే అశోక్ అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న మైలారం గ్రామ మాజీ సర్పంచ్ అరకిల్ల ప్రసాద్, మాజీ ఎంపిటిసి గడిపే విజయ విజయ్ కుమార్, మాజీ ఉపసర్పంచ్ అర్జల సాంబరెడ్డిలు ఆయన భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ4000 ఆర్థిక సాయం చేసి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసినారు,ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ నాయకులు నూనె కిరణ్, బత్తిని చిన్న తిరుపతి, మస్కే భాస్కర్, గడిపే చంద్రమౌళి, అరికిల్ల దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర సర్వేకు ప్రజా ప్రతినిధులు సహకరించాలి

**-ఎమ్మెల్యే జి ఎస్ ఆర్...**



**శాయంపేట ( మన వార్త నవంబర్ 6):-** శాయంపేట రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు సహకరించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయన రావు అన్నారు.మండల కేంద్రంలోని బీసీ కాలనీలో చేపట్టిన కులగనన కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని బీసీ ఎస్సీ ఎస్టీ బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ప్రణాళికలు రూపొందించి అమలు చేయడమే ఈ సమగ్ర సర్వే లక్ష్యం అన్నారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సత్యనారాయణ, ఎంపీడీవో, ఏ ఎస్ ఓ ప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, అధికార ప్రతినిధి చిందం రవి,నాయకులు చల్ల చక్రపాణి, పోలపల్లి శ్రీనివాస్ రెడ్డి, మారేపల్లి గట్టయ్య, చిరంజీవి, చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల పొలాలను కాపాడండి



**మాజీ బీసీ కమిషన్ మెంబర్ తల్లోజు ఆచారిలినవంబర్ 6 మన వార్తా ప్రతినిధి.**

కల్వకుర్తి మండలంలోని తర్నికల్ గ్రామంలో 275ఎకరాల భూమిని 120 మంది రైతుల పోలాలను అన్యాయంగా కొంతమంది పెత్తందార్లు కబ్జాకు గురి చేస్తున్నారని,అధికారులు రైతుల పొలాలను కాపాడాలని మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యుడు తల్లోజు ఆచారి డిమాండ్ చేశారు.బుధవారం రోజు గ్రామంలో రైతులలు కలిసి నిరసన కార్యక్రమం చేపట్టగా,వారికి తల్లోజు ఆచారి మద్దతు తెలిపారు. తల్లోజి ఆచారి మాట్లాడుతూ 275 ఎకరాల భూమిని రైతులకు కాకుండా కొంత మంది ఆక్రమించుకున్నారని మండిపడ్డారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని రైతుల భూములను కాపాడాలని లేనియెడల రైతులతో కలసి ఉద్యమిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రైతులు రాజేందర్ రెడ్డి కిరణ్ రెడ్డి,నబి,శ్రీశైలం,అంజయ్య,వెంకటయ్య,దాసు,ఆంజనేయులు,తాళ్ల సురేష్ గౌడ్, రైతులు బిజెపి నాయకులు మొగిలి దుర్గాప్రసాద్, బండెల రామచంద్రారెడ్డి, శ్యాంసుందర్,రాఘవేందర్ గౌడ్, సురేందర్ గౌడ్, బోడ నరసింహ, శివ తదితరులు పాల్గొన్నారు.

## అనంతగిరి బ్రిడ్జి నిర్మాణానికి రూపాయలు కోటి 55 లక్షలు మంజూరు చేసిన ముఖ్యమంత్రి



**ఇల్లంతకుంట నవంబర్: 06 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల మార్కెట్ కమిటీ చైర్మన్ ఐరెడ్డి చైతన్య మహేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు సీనియర్ నాయకులు చిట్టి ఆనంద రెడ్డి మానకొండూరు నియోజకవర్గం డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిసారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం మానకొండూరు నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ నేతృత్వంలో మండలంలోని అనంతగిరి గ్రామంలో బ్రిడ్జి నిర్మాణం చేయాలని కోరగా,వెంటనే సీఎం స్పందిస్తూ రూపాయలు ఒక కోటి 55 లక్షలను తక్షణమే మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.అదేవిధంగా మండలంలోని పలు గ్రామాలలో అభివృద్ధి పనులకు నిధులను ఎమ్మెల్యే అడగడంతోనే సీఎం మంజూరు చేశారు.అనంతగిరి ప్రాజెక్టు పరిసర ప్రాంతాలను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ఏర్పాట్లు చేస్తామని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి సూచనల మేరకు మానకొండూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని పేర్కొన్నారు.అనంతగిరి గ్రామానికి బ్రిడ్జి కావాలని అడగగానే కోటి 55 లక్షల నిధులను కేటాయించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మానకొండూర్ ఆరోగ్య ప్రధాత,ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కు మండల ప్రజల పక్షాన,అనంతగిరి గ్రామ ప్రజల పక్షాన,మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## తోటి స్నేహితురాలికి ఆర్థిక సాహాయం అందజేత



**శాయంపేట (మన వార్త నవంబర్ 06)** శాయంపేట మండలం కొత్తగట్టు సింగారం గ్రామానికి చెందిన తమ స్నేహితురాలైన బొట్ల మౌనిక తండ్రి మొగిలి గత కొద్ది రోజుల నుండి డెంగ్యూ జ్వరంతో బాధపడుతూ గత నెల అక్టోబర్ 30వ తేదీన మరణించారు.విషయం తెలుసుకున్న మౌనిక యొక్క స్నేహితులు (2009 - 10 పదవ తరగతి) స్నేహితురాలికి ప్రగాఢ సానుభూతి తెలిపి అనంతరం మౌనిక కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో పదవ తరగతి తోటి స్నేహితులు సాగరిక, సుకన్య ,అర్చన,కిషోర్ ,వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## 21న టెంట్ వేసుకొని ఇంటి వద్ద ఉంటా దరఖాస్తులు ఇవ్వండి..



**-దళిత బంధు ఇవ్వకుంటే కాంగ్రెస్ ప్రజాప్రతినిధులను నియోజకవర్గంలో తిరగనివ్వం...**

**-ప్రాణం పోయిన తల తెగిన దళితులకు అండగా ఉంటా...**

**-హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి...**

**హుజూరాబాద్,నవంబర్ 06( మన వార్త ప్రతినిధి):** దళిత బంధు విషయంలో తన ప్రాణం పోయిన తల తెగిన దళితులకు అండగా ఉంటానని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హామీ ఇచ్చారు. బుధవారం హుజరాబాద్ లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దరఖాస్తులను కలెక్టర్ వద్దకు స్వయంగా తానే తీసుకువెళ్లి కలెక్టర్కు అందజేస్తానన్నారు. ఈనెల 20 లోపు దళితులందరికీ రెండో విడత దళిత బంధు ఇవ్వకుంటే కాంగ్రెస్ నాయకులను ప్రజాప్రతినిధులను నియోజకవర్గంలో తిరగనివ్వమని హెచ్చరించారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు పండించిన పంటను గింజ కూడా కొనడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పంటను కొనుగోలు చేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వంపై నమ్మకం లేకపోవడంతో ప్రైవేట్ వ్యక్తులను ఆశ్రయించి ధాన్యాన్ని అమ్ముకుంటున్నారని అన్నారు. ఒక్కో రైతు క్వింటాల్ పై 900 రూపాయల వరకు నష్టపోతున్నారని అన్నారు. రెండు లక్షల రుణమాఫీ చేశామంటూ గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం 40 శాతం మందికి మాత్రమే రుణమాఫీ చేశారని మిగిలిన 60శాతం రైతులకు వెంటనే రెండు లక్షల రుణమాఫీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సన్న వడ్లను గుర్తించేందుకు కొత్తగా మిషన్లు తీసుకువచ్చి దానిలో ఒక గింజను వేసి నిర్ధారించడం ఎంతవరకు సరైందని ఆయన అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గం లో 90 శాతం దొడ్డు వడ్లనే పండిస్తారని అన్నారు. రైతులను రుణమాఫీ, బోనస్, రైతు బీమా, రైతు భరోసా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను దిగముంచిందన్నారు. రైతులు ప్రభుత్వానికి అమ్మిన వడ్లకు కూడా డబ్బులు ఇస్తారో లేదో అని ఆందోళన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. అలాగే పత్తి పండించిన రైతులకు కూడా 7000 నుంచి 7500 ఇస్తామని చెప్పిన ప్రభుత్వం కనీసం 5000 కూడా ఇచ్చే పరిస్థితి లేదన్నారు. ప్రభుత్వం వెంటనే రైతులను అన్ని విధాల ఆదుకోకుంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్, మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, నాయకులు కౌన్సిలర్లు అపరాధ ముత్యం రాజు, తాళ్లపల్లి శ్రీనివాస్ కొండ్ర నరేష్, తొగరు సదానందం, మారపల్లి సుశీల, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు అమ్మిన ఫెర్టిలైజర్ షాప్ యజమాని



**-20 మంది రైతులు 70 ఎకరాలలో పంట సాగు..**

**-పంట చేతికి వచ్చే సమయంలో వరిపంట ధాన్యం వివిధ రకాలు..**

**-స్పందించని యజమాని వెనకాల పెద్దల ప్రమేయం ఉన్నాయని రైతులు అనుమానం..**

**-రసీదు లేనిది ఎలాంటి ఎరువులు,విత్తనాలు కొనొద్దని ఆరైతుల సూచన..**

శాయంపేట (మనవార్త నవంబర్ 06) రెక్కలు ముక్కలు చేసుకుని.అప్పో సప్పో చేసి వరి సాగు చేస్తున్నామని, తీరా సాగు ప్రారంభించాక పైరు ఎదగడం లేదని, డీలర్లు నకిలీ విత్తనాలు అంటగంటడంతోనే ఈ పరిస్థితి దాపురించిందని మండలానికి చెందిన పలువురు రైతులు ఆందోళన వ్యక్తం చేశారు.ఈ మేరకు మీడియాకు వివరాలు వెల్లడించారు.శాయంపేట మండలం పత్తిపాక గ్రామానికి చెందిన 20 మంది రైతులు దాదాపు 70 ఎకరాల్లో వరిపంటను సాగు చేయగా మొదట్లో పైరు బాగానే ఉన్నప్పటికీ పంట చేతికి వచ్చే సమయంలో వరిపంట ధాన్యం వివిధ రకాలుగా రాగా డీలర్ ఇచ్చిన నకిలీ విత్తనాలతోనే ఈ పరిస్థితి వచ్చిందని నిర్ధారించుకొని రైతులు మూకుమ్మడిగా పరకాల పట్టణం హుజురాబాద్ రోడ్డు లోని కళ్యాణి ట్రేడర్స్ షాపు యజమానిని నిలదీయగా స్పందన కరువైందనీ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.స్పందించని యజమాని వెనకాల పెద్దల ప్రమేయం ఉన్నాయని రైతులు అనుమానిస్తున్నారు.ఆమని అని నమ్మించి నకిలీ విత్తనాలను అమ్మగా కొన్న మేము ఎకరాకు 30 వేల పెట్టుబడి పెట్టి నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.జరిగిన నష్టానికి నష్టపరిహారం కల్పించి ఇలా నకిలీ విత్తనాలు అమ్మే ఫెర్టిలైజర్ షాప్ లను వెంటనే మూసివేయాలని రైతులు అధికారులను కోరుకుంటున్నారు.విత్తనాలు, ఏ ఇతర ఎరువులకు సంబంధిత రసీదు లేకుండా అధిక ధరలకు అమ్మి రైతులను నష్టపరిచే విధంగా ఉన్న ఫెర్టిలైజర్ షాప్ లను గుర్తించి వారి పైన చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని రైతులు వేడుకుంటున్నారు. నష్టపోయిన వారిలో రైతులు పల్లెబోయిన రవి,సాంబయ్య, రాజయ్య, స్వామి, మొగిలి, అశోక్,తిరుపతి , సాంబయ్య లు ఉన్నారు.

## మొదలైన సమగ్ర ఇంటింటి సర్వే..



**జమ్మికుంట,నవంబర్ 06( మన వార్త ప్రతినిధి):** సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వే, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రారంభమైంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, మరియు కుల సర్వే సమగ్ర కుటుంబ సర్వే బుధవారం మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ అయాజ్ పట్టణంలో ప్రారంబించారు. మున్సిపల్ అధికారులు, ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, జూనియార్ అసిస్టెంట్లు, సి ఎల్ ఆర్పిలు, అర్పీలు సర్వేలో భాగంగా పట్టణంలోని వార్డులలో ఇంటింటా తిరుగుతూ స్టిక్కర్స్ అంటించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ ఆయాజ్ మాట్లాడుతూ సర్వే చేసేటప్పుడు ఎటువంటి దుష్ప్రచారాలు ప్రబలకుండా చూసుకోవాలన్నారు. మున్సిపల్ కార్యాలయంలో షెడ్యూల్ ప్రకారంగా పూర్తి చేయాలన్నారు. ఎటువంటి ఒత్తిడి లేకుండా, తప్పిదాలు లేకుండా సర్వేను పూర్తి చేయాలన్నారు.అదేవిదంగా సర్వే అధికారులకు ప్రజలు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్లు మేనేజర్ జి రాజిరెడ్డి, డీ నరేష్ , టీపివో శ్రీధర్, టి పి ఎస్ ప్రదీప్ కుమార్, అకౌంట్ ఆఫీసర్ రాజశేఖర్, సీనియర్ అసిస్టెంట్ భాస్కర్, వాణిలతో పాటు పలువురు పాల్గొన్నారు.